

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త


## విఎస్‌యులో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు



**వెంకటాచలం, జనవరి 3, ప్రభాతవార్త:** విక్రమసింహపురి విశ్వ విద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె ఎన్నో నిందలు, అవమానాలు ఎదుర్కొని గొప్ప స్థాయికి వచ్చిందన్నారు. సావిత్రిబాయి పూలే చేపట్టిన అనేక సంస్కరణలు ఎంతో మందికి ఆదర్శప్రాయమన్నారు. చిన్నతనంలోనే జ్యోతిరావ్‌పూలేతో ఆమె వివాహమైనప్పటికీ భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యనభ్యసించి కఠోర దీక్షతో ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. ఆమె జీవితం ఉపాధ్యాయులకు ఒక గొప్ప సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య విజయానంద్‌కుమార్‌బాబు, సుజనానాయర్, డీన్ విజయ, సాయిప్రసాద్‌రెడ్డి, అల్లం ఉదయశంకర్, సునీత, మధుమతి, విద్యా ప్రభాకర్, విజేత తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త:** జిల్లాలో ఈ నెల 8వ తేదీన జరగనున్న గ్రూప్ 1 పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన ముందస్థు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, లైజనింగ్ అధికార్లను చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో గ్రూపు 1 పరీక్షల ముందస్థు ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మలతో కలిసి సంబంధిత లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్‌లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన జిల్లాలో జరిగే గ్రూప్ 1 పరీక్షల్లో మొత్తం 6045 మంది అభ్యర్థులు హాజరవుతారని, 16 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీపీఎస్సీ వారి సూచనలు, మార్గదర్శకాల మేరకు ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక జిల్లా అధికారిని లైజనింగ్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. సంబంధిత లైజనింగ్ అధికారులు సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లతో సమన్వయం చేసుకుని పరీక్షకు హాజరగు అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్షలు జరుగు సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు లైటింగ్, ఫ్యాన్, తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నుడా చైర్మన్ టి.బాపిరెడ్డి, డీఆర్‌డీఏ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకటరావు, నాగరాజు, జెడ్పీ సీఈవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న భూసర్వే పథకం చారిత్రాత్మకం



**అనంతసాగరం, జనవరి3ప్రభాతవార్త:** దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 150సంవత్సరాల అనంతరం మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న భూహక్కు -భూరక్ష పథకం చారిత్రాత్మకమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .మంగళవారం మండల కేంద్రమైన అనంతసాగరంలోని 16సచివాలయ పరిధిలో నూతనంగా మంజూరైన 256 పెన్షన్లు, జగనన్న భూహక్కుభూరక్ష పథకం కింద లబ్ధిదారులకు హక్కుపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు హక్కు పత్రాలను అందజేస్తున్నారన్నారు. వీటి ద్వారా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తగ్గు ముఖం పడుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పెన్షన్ నగదను 2500నుండి 2750రూపాయలకు పెంచి అందజేస్తునా న్నరన్నారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్‌బీ కుమార్తెకు ఇటీవల వివాహం కావడంతో ఆ వధూవరులైన ముజరీన్, నసీర్‌లను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించారు. నసీర్ వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తూ వివాహ సమయంలో ను వృత్తిలో భాగంగా పెన్షన్లు పంపిణీ చేయడం పట్ల నసీర్‌ను అభినందించారు. ఇటీవల వివాహమైన సల్మాన్‌బాష దంపతులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో వారి నివాసంలో పరామర్శించారు.

## ట్యాబ్‌లు పంపిణీ చేసిన వేమిరెడ్డి



**నెల్లూరు కార్పోరేషన్ జనవరి 3 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి విపిఆర్ విద్యా (ఇఎం) పాఠశాలలో మంగళవారం 8 వతరగతి విద్యార్దులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ,విపిఆర్‌పౌండేషన్ పౌండర్,చైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరియు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అద్యక్షురాలు,స్దానిక సలహాకమిటి,ఎస్‌వి దేవస్దానం మరియు ఉత్తరభారదేశ తిరుమల,తిరుపతి దేవస్దానంలు న్యూ డిల్లీవారు పాల్గోని ట్యాబ్‌లను విద్యార్దులకు అందించారు.డిజిటల్ ఎడ్యుకేషన్ వైపుకు ఆంద్రప్రదేశ్ విద్యావ్యవస్దను నడిపించడానికి ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నడుము బిగించి నూతన విద్యా విధానంలో భాగంగా ట్యాబ్‌లు పంపీణి చేశారు. అదే విధానాన్ని మన పాఠశాలలోను ప్రారంబించాలని సత్సకంల్పంతో ఈ ట్యాబ్‌లను 8 వతరగతి చదువుతున్న 30 మంది విద్యార్దులకు పంపీణి చేయడం జరిగింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విద్యార్దులనుద్దేశించి మాట్లాడుతు పోటి ప్రపంచంలో విద్యార్దుల తమ తమ లక్ష్యాలను సాదించేందుకు ట్యాబ్‌లు ఉపయోగపడుతాయని మిగిలిన తరగతులకు కూడా ఈ అవకాశం కలి ్పంచాలని కోరారు. ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు 8 వతరగతి విద్యార్దులకు ఈ సదావాకాశాం ద్వారా డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని సాంకేతిక విద్యను శాస్త్రయుక్తంగా ఉపయోగించుకొని విద్యార్దుల అభివృద్ధి సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో పౌండేషన్ సిఇఒ విటి శ్రీనివాస్, ఉపాధ్యాయుల బృందం పాల్గోన్నారు.

## సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించిన డీబీసీడబ్ల్యూవో



**నెల్లూరుటౌన్, జనవరి 3, ప్రభాతవార్త:** భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయినీ సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ జిల్లా అధికారి వై.వెంకటయ్య నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండ

**వెంకటాచలం, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటూ సంక్షేమం గురించి నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చవటపాళెం పంచాయతీలోని సరస్వతినగర్ వద్ద ఉన్న కాంపోజిటివ్ రీజినల్ సెంటర్ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాబ్‌మేళా కార్యక్రమాన్ని మంత్రి కాకాణి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి సంస్థ అయిన కాంపోజిటివ్ రీజినల్ సెంటర్ ద్వారా వికలాంగులకు మెరుగైన సేవలు అందుతున్నాయని, ఈ సెంటర్ జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండడం ఒక వరంగా భావిస్తున్నామన్నారు. వికలాంగులు త్వరగా కోలుకునేందుకు అనేక రకాల వైద్య చికిత్సలు, వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహిస్తూ దివ్యాంగులకు ఈ సంస్థ అందిస్తున్న సేవలు



అమోఘమన్నారు. సామాన్యులకు సేవ చేయడం కంటే దివ్యాంగులకు సేవ చేయడం గొప్ప అవకాశంగా భావించడం శుభపరిణామమన్నారు. ఈ కేంద్రంలో నిష్ణాతులైన శిక్షకులు అనేక రకాల థెరపీలు అందిస్తూ సమాజంలో దివ్యాంగులకు మరింత జీవితం గడిపేలా కృషి చేస్తున్నారన్నారు. ఇందుకు అనుగుణంగా తల్లిదండ్రులు కూడా ఆత్మస్థైర్యంతో, ధృఢ సంకల్పంతో తమ బిడ్డలను ఒర్పుగా చూసుకుని వారికి మంచి భవిష్యత్తు అందించాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల ఉపకరణాలు, మోటారు వాహనాలు అందిస్తున్నామని, త్వరలో ఒక మెగా మేళా నిర్వహించి మరిన్ని ఉపకరణాలు అందించను న్నారన్నారు. గతంలో నిర్వహించిన జాబ్‌మేళాలో అనేక మంది వికలాంగులు ఉద్యోగాలు పొందార న్నారు. మరికొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఎక్కువగా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తామని, వికలాంగులకు ప్రభుత్వం అండగా ఉండి వారికి అవసరమైన అన్ని చర్యలను సీఎం జగన్మోహన్‌రెడ్డి చేపడుతు న్నారన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమ నైపుణ్యంతో చేసిన వస్తువులను ఎగ్జిబిషన్‌గా ఏర్పాటు చేయడంతో మంత్రి తిలకించారు. సికింద్రాబాద్ ఎన్ఐఈ పీఐడీ డైరెక్టర్ బి.వి.రామ్‌కుమార్, కాంపోజిటివ్ రీజినల్ సెంటర్ డైరెక్టర్ రాజ్‌మణిపాల్, ఏడీ నాగరాజకుమారి, కోఆర్డినేటర్ మారుతీకృష్ణ, ఏవో ప్రదీప్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరులో ముగ్గురమ్మల ఉత్సవం



**అల్లూరు, జనవరి 3 ప్రభాతవార్త** అల్లూరు గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ, కళుగోళమ్మ, పోలేరమ్మ ఉత్సవాలు మంగళవారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఉదయాన్నే అమ్మవార్ల దేవస్థానాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అమ్మవార్ల ఆలయాలను పూలతో అలంకరించారు. ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ మొదటిగా కుమ్మరి వారి ఆచారం మొదలు పెట్టగా ఊరు గ్రామంలోని మహిళలందరూ ఊరేగింపుగా 1001 సద్ది కుండలను నెత్తిన పెట్టుకొని బయలుదేరారు. కాటంరెడ్డి విష్ణుప్రియమ్మ ఆధ్వర్యంలో మహిళలు సద్ది కుండలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా పోలేరమ్మ అమ్మవారికి సద్ది నివేదన సమర్పించారు. పోలేరమ్మ ఆలయం వద్ద కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. సద్ది నివేదించిన మహిళలందరూ బంగారు చీరలో దర్శనమిస్తున్న పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గంగమ్మ వెండి చీరలో భక్తులకు దర్శనమిచ్చారు. కళుగోళమ్మ విశేష పూల అలంకరణతో దర్శనమిచ్చారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ ఆచారాలు కొనసాగిస్తూ రాత్రివేళ విశేష పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణతో ముగ్గురమ్మలు గ్రామోత్సవానికి బయలుదేరారు. అల్లూరు ఊరు గ్రామం అంతా విద్యుత్ దీపాల అలంకరణతో మెరిసిపోతుండగా అమ్మవార్ల ఉత్సవాలను తిలకించేందుకు స్థానిక ప్రజలు, దూర ప్రాంతాల వచ్చిన భక్తులతో అల్లూరులో పండుగ వాతావరణం నెలకొనింది. సినీ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి.

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రతి బాలిక చదువుకోవాలన్న సంకల్పంతో పాటు వారి ప్రాథమిక హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి బాలిక సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులతో పాటు ఆర్థిక స్వాలంబన దిశగా ముందుకు వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సబల కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జెడ్పీ సీఈవో చిరంజీవి, విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఐసీడీఎస్ పీడీ సౌజన్య, ఐటీడీఏ ఏపీవో మందా రాణి తదితరులతో కలిసి జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో ఆ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత



సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లాలో వినూత్నంగా సబల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఈ కార్యక్రమం ద్వారా బాల్యవివాహాల నిర్మూలన, లింగ వివక్ష, మహిళలపై హింస, చట్టాల్లో రక్షణ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో నెల్లూరు జిల్లాలోనే సారా ఉద్యమానికి నాంది పలకడం జరిగిందని, అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో సబల కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తృతంగా తీసుకెళ్లి ప్రపంచానికి చాటి చెప్పడం జరుగుతుందన్నారు. మహిళా సాధికారత కోసం, బాలికల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను, పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అమలులో కొంత వెనుకబడి ఉన్నాయన్నారు. వీటిని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే చేసిన పోరాట ఫలితమే బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పడ్డాయన్నారు. ప్రతి బాలిక శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, జెడ్పీ సీఈవో చిరంజీవి, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐసీడీయస్ పీడీ సౌజన్య, ఐటీడీఏ పీవో మందా రాణి, ఆర్ఐవో రామారావు తదితరులు ప్రసంగిస్తూ సమాజంలో స్త్రీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని, నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా స్త్రీలు పోటీ పడి మేము ఎవరికీ తీసిబోమని నిరూపిస్తున్నారన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ ఉన్న కొన్ని కట్టుబాట్లకు లోబడి మహిళలు ముందుకు రాలేని పరిస్థితి ఉందన్నారు. మహిళా సాధికారతకు నేడు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, పథకాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా డీకేడబ్ల్యు కళాశాల విద్యార్థినీలు అనురాధ, మధులత, యామిని ఆలపించిన గేయాలు ఎంతగానో అలరించాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన బేటీ బచావో.. బేటటీ పడావో పుస్తకాన్ని జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. తొలుత భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటరావు, సోషల్ వెల్‌ఫేర్ డీడీ వెంకటయ్య, జిల్లా మైనారిటీ వెల్‌ఫేర్ అధికారి కనకదుర్గ భవాని, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పరిమళ, వివిధ కళాశాలల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో దళితులపై దళిత పోలీస్ అధికారులు వివక్షత

**కావలి, జనవరి 3 ప్రభాతవార్త** వైసిపి జగన్‌రెడ్డి పాలనలో దళిత పోలీస్ అధికారుల సాక్షిగా దళితులపై అరాచక దాడులు, హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని, అయినా ఈ దళిత పోలీస్ అధికారులు వైసిపి నేతలకు అడుగుమొడుగులు ఎత్తడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పరసా వెంకట రత్నం, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యలు దుయ్యబట్టారు. మంగళవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట రమణను టిడిపి మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు,టిడిపి నేతలు కలిశారు. అనంతరం కావలి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు పరసా రత్నం,పాశం సునీల్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యలు మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో దళితులపై దాడి చేసిన వారిని అరెస్టులు చేసి కేసులు నమోదు చేయరా అని వారు ప్రశ్నించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డంపెట్టుకొని జిల్లా ఎస్పీగా విజయరావు, కావలి డిఎస్పీగా వెంకట రమణలు పోలీస్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ దళిత పోలీస్ అధికారుల పాలనలో వైసిపి నేతలు దళితులపై అరాచకాలు చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహిస్తారా



అంటూ పోలీస్ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోలు బంకు వద్ద పెట్రోలు పట్టే గోచిపాతల తేజపై వైసిపి నాయకుడు మహేష్‌నాయుడు అమానుషంగా దాడి చేసి ఇనుప రాడ్లతో చితకబాది చంపబోయాడన్నారు. దళితుడు తేజపై చేస్తున్న ఈ దాడి వీడియో రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ అయిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ దారుణ దృశ్యాన్ని చూసి ఖంగుతిన్నారన్నారు. సంఘటన జరిగి మూడు రోజులైనా ఈ పోలీస్ అధికారులు వైసిపి నేత మహేష్‌నాయుడుని నేటికీ అరెస్ట్ చేయలేదన్నారు. అతనిపై 307 కేసు నమోదు చేయలేదన్నారు. ఈ దళిత పోలీస్ అధికారులు దళితుల్ని ఆదుకోరా అంటూ మండిపడ్డారు. అలాగే బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన దళిత టిడిపి యువనేత పైడి హర్ష కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పోలీసుల వేధింపులకు తాళలేక కావలి ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఇదే దళిత పోలీస్ అధికారులు ఈ సంఘటనకు ముందు పైడి హర్షాను కావలి ఎమ్మెల్యే నివాసానికి తీసుకెళ్లి దళితుడన్న విషయం కూడా చూడకుండా ఆ ఎమ్మెల్యే కాళ్లు పట్టించిన ఘనత ఈ పోలీస్ అధికారులకే దక్కిందని దుయ్యబట్టారు. అతని మీద రౌడీషీట్ కూడా ఓపెన్ చేశారన్నారు. దళితుల్ని రక్షించుకోలేని ఈ పోలీస్ అధికారులు సిగ్గుపడాలన్నారు. ప్రస్తుతం పైడి హర్ష చెన్నై అపోలో వైద్యశాలలో వెంటిలేటర్‌పై ప్రాణాపాయ పరిస్థితిలో వున్నాడన్నారు. ఈ రెండు సంఘటనలకు ముందు ముసునూరులో దళిత యువకుడు కరుణాకర్ ఆత్మహత్యకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బాధ్యుడన్నారు. ఉదయగిరి నారాయణను చెట్టుకు వేలాడతీసి హత్య చేశారన్నారు. ఉదయగిరి నారాయణ, ముసునూరు కరుణాకర్ సంఘటనలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్రల నాయకత్వంలో టిడిపి నేతలు పోరాటం చేసి ఆ రెండు కుటుంబాలను ఆదుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.వైసిపి పార్టీకి చెందిన దళిత నేతల్ని ఆ పార్టీ వారే చంపడం, ఆ కుటుంబాల్ని తెలుగుదేశం పార్టీ ఆదుకోవడం జరిగిందన్నారు.

**దళిత సంఘాలు, దళితులు కదలి రావాలి...**

తెలుగుదేశం పాలనలో చీమ చిట్టుక్కుమంటే మేమున్నామంటూ గగ్గోలు పెట్టిన దళిత సంఘాలు, దళితులు వైసిపి పాలనలో నోరు మెదపకపోవడం ఏమిటని మాజీ ఎమ్మెల్యేలు పరసా వెంకట రత్నం, పాశం సునీల్‌బాబులు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ పాలనలో దళితులపై హత్యలు, ఆత్మహత్యలు, దాడులు పేట్రేగిపోతున్నాయని దళిత సంఘాలు, దళితులు ఏకమై దళితుల్ని కాపాడుకునేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరుల దాడులు, వేధింపులు, తప్పుడు కేసులకు దళితులు తాళలేకపోతున్నారన్నారు. గోచిపాతల తేజ,పైడి హర్ష సంఘటనలకు సంబంధించిన వారిపై సక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య,టిడిపి నేతలు జ్యోతిబాబురావు, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కాకి ప్రసాద్, ఏగూరి చంద్రశేఖర్,దేవకుమార్ మాదిగ, బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకులు, దళిత నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉదయగిరి జనవరి 3 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 192 వ జయంతి సందర్భంగా గండిపాళెం పోస్టుమాస్టర్ యాదాలశివ ఆధ్వర్యంలో పోస్టాఫీస్ క్యాలెండర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ అయిన మహాలక్ష్మీని సత్కరించారు. ఈకార్యక్రమంలో యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## సాయిత్రిభాయిపూలే జయంతి



**సీతారామపురం జనవరి 3 ప్రభాతవార్త:** సీతారామపురంలోని స్రీశక్తి భవన్‌లో చదువుల తల్లి సామాజిక ఉద్యమకారిణి భారతదేశ తొలి ఉపాధ్యాయని సాయిత్రిభాయి పూలే జయంతి ఉత్సవం సందర్భంగా మండల మహిళా అధికారులను ఘనంగా సనా మ్మనించారు.ఈ కార్యక్రమంలో మహనీయులు విగ్రహ సముదాయ నిర్మాణ కమిటి కన్వీనర్ డాక్టర్ కలివెల ఎలిషాకుమార్ అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు మహిళలకు ఎన్నో కష్టాలను ,అవమానాలను జయించి విద్యను అందించిన నేటి మహిళల స్తితికి గొప్ప ఔనత్యం తెచ్చారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహనీయుల విగ్రహ సముదాయ కమిటి అధ్యక్షులు నేలటూరుజాషువా,సీతారామపురంసర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ,అయ్యవారిపల్లి సర్పంచ్ దుగ్గయ్య యాదవ్, డిఆర్‌డిఏ ఎపిఎం సుధాకర్‌రావు, ఇఒపిఆర్‌డి భార్గవ్ ,ఇన్‌చార్జి తహసిల్దారు షాజియాబేగం, డాక్టర్ స్వప న్న, ఎపిఒ సుహాసిని,బుజ్జి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబ్బీపురంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

**అనుమసముద్రంపేట, జనవరి3ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం పెద్దబ్బీపురంలో మంగళవారం రోగుల ఇంటికి వెళ్ళే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్‌పేట పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మంజులమ్మ గ్రామంలో ఇంటివద్దకే వెళ్ళి జ్వరపీడిత రోగులను పరిక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. గ్రామంలోని గర్భవతులు, బాలింతలను పరిశీలించి వారికి అవసరమైన మందులు, సలహాలు , సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రికి రాలేని రోగులకు ప్రతి గ్రామంలోను ఇంటికెళ్ళి చికిత్స చేస్తామన్నారు. డెంగ్యూ రక్తపరిక్షలను ప్రవేటు హాస్పెటల్ ల్లో కానీ, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో కానీ చేసినప్పుడు పాజిటివ్ అని వస్తే అది డెంగ్యూ జ్వరం నిర్ధారణ అయినట్లుకాదన్నారు. నెల్లూరు ప్రభుత వైద్యశాలలో కానీ, ఎలీసా అనే రక్త నమూనా పరిక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరం నిజ నిర్ధారణ చేస్తారన్నారు. ప్రవేటు వైద్యశాలలు నిర్వహించే డెంగ్యూ జ్వర పరిక్షలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఒ దేవసేనమ్మ, హెచ్‌వి కుమారి, ఎఎన్‌ఎం , హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్‌బండ్లపై ప్రధాని పోటోముద్రించాలి

**వింజమూరు, జనవరి3ప్రభాతవార్త:** ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్‌వాహనాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడి ఫోటోను ముద్రించి రేషన్‌ను పంపిణీ చేయాలని ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారావ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నూరుశాతం నిధులతో కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రానికి బియ్యం పంపిణీ చేస్తుందని, గతంలోకేజీకి 3రూపాయలున్న రాష్ట్ర వాటాను కూడా కేంద్ర ప్రభుత్వమే భరించి రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తుంటే అలాంటిది వాహనాలపై ముఖ్యమంత్రి ఫోటోను ముద్రించి రేషన్ పంపిణీ చేయడం రాష్ట్రంలోని లబ్ధిదారులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బియ్యమేనని మోసం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వమే బియ్యం అందిస్తున్నందున రేషన్‌షాపుల ద్వారానే బియ్యం పంపిణీ చేయాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వాహనాలపై ప్రధానమంత్రి మోడి ఫోటోను ముద్రించాలని కోరారు.

## టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**వింజమూరు, జనవరి3ప్రభాతవార్త:** ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 4న నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని నేతాజీ వికాస్ పాఠశాలలో మనో హర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్‌టెస్ట్ ఎగ్జామ్ కరపత్రాన్ని స్థానిక అపస్మానేతలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ అపస్మా ఏర్పాటులో కీలకపాత్ర వహించిన మనోహర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈటాలెంట్‌టెస్ట్‌ను నిర్వహిస్తున్నా మన్నారు.ముందుగా పాఠశాల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి ప్రతిభచాటిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో అపస్మా రాష్ట్రఉపాధ్యక్షులు రమణారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడు కె.వి.రత్నం, గౌరవాధ్యక్షులు మద్దూరు గోపాల్‌రెడ్డి, అపస్మా నియోజకవర్గ నాయకులు జి.శ్రీనివాసరావ్, పోలు అంకిరెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో స్కూల్‌లో సాయిత్రి భాయి పూలే జయంతి



బుచ్చి జనవరి 3ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని రెయిన్‌బో స్కూల్ మేనేజిమెంట్ వారు పాఠశాలలో ఏర్పాటు చేసిన సాయిత్రి భాయి పూలే కార్య క్రమానికి ముఖ్య అతి థిగా బుచ్చి పురపాలక సంఘం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళీ,దళి తనాయకులు వ్యాయమ ఉపాధ్యా యులు భీమతాటి వెంకట రమణయ్య,పాఠశాల ప్రిన్సి ఫల్ చిట్టిబాబు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు మహిళల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన గొప్ప త్యాగశీలి సాయిత్రిభాయి పూలే అని కొనియాడారు. భారతదేశంలో మొట్ట మొదటి సారి మహిళా ఉపాధ్యాయురాలుగా బాలికలకు చదువు చెప్పిన గొప్పతల్లి అని ప్రశంసించారు. దళితనాయకుడు భీమతాటి రమణయ్య మాట్లాడుతు మహిళల చదువుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు నేర్పించి చైతన్య వంతులుగా వారిని తయారు చేసింది. అంతేకాకుండా బాల్య వివాహాలను గట్టిగా వ్యతిరేఖించింది.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బునియాద్ పుస్తకం ఆవిష్కరణ



బుచ్చి జనవరి 3 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని అపస్మా ప్రవేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్ యంలో బునియాద్ (పునాది) హిందీపుస్తకాన్ని జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్,బుచ్చి అధ్యక్షులు అయబ్‌ఖాన్ ఆవిష్క రించారు.ఈ సందర్భంగా రచయితగుంజినాగభూషణం ని అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీదర్ మాట్లాడుతు మనజాతీయ భాష హిందీని సులభంగా నేర్చుకునే విధంగా ఈ పుస్తక రచన జరిగిందని విద్యార్ధులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈకార క్రమంలో కరస్పాండెంట్ మస్తాన్‌సాహెబ్,మల్లేశ్వర్‌రెడ్డి, సుజన, హిందీ ఉపాధ్యాయులు అమీర్ పాల్గొన్నారు.

## విద్యలో సాంకేతికత పెంచేందుకు ట్యాబులు



కొండాపురం, జనవరి 3 ప్రభాతవార్త విద్యలో సాంకేతికతను పెంచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగానే ట్యాబులు పంపిణీ చేస్తున్నట్లు కొండాపురం జెడ్పీటీసీ యల్లావుల వెంకట్రావు తెలిపారు. మంగళవారం మండలంలోని సాయిపేటలో శ్రీదామ చినబాబు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌యం సులోచనా దేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబులను జెడ్పీటీసీ వెంకట్రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యారంగంలో పలు విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. హైస్కూలు స్థాయి నుండే విద్యలో సాంకేతికతను పెంచేందుకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబులను 8వ తరగతి విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సర్పంచ్ పాలకీర్తి కోటేశ్వరమ్మ, ఎంపిటిసిలు గోవిందమ్మ, మహేశ్వరి, పాఠశాల చైర్మన్ కె.శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ చెన్నకేశవులు, విఆర్వో ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామారావు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మర్రిపాడు, జనవరి3ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీలను మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి మాలకొండరావ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు మోహన్‌ప్రసాద్, అధ్యక్ష, రపధాన కార్యదర్శులు ఖాజారసూల్, సుధాకర్, సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, గుట్టపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## 4 నుండి సగ్రహానాత్మక పరీక్షలు

**సీతారామపురం జనవరి 3 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో ఈనెల 4 వ తేది నుండి 10 వ తేది వరకు 1 నుండి పదితరగతుల విద్యార్ధులకు మొదట స గ్రహానాత్మక పరీక్షలు నిర్వహించాలని ఎంఇఒ మస్తాన్‌వలి తెలిపారు.మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లా కామన్ పరీక్షబోర్డు ద్వారా అందజేయబడిన ప్రశ్నిల పత్రములు మాత్రమే ఉపయోగించి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. 1 నుండి 5 వ తరగతివరకు ప్రశ్నపత్రాలను ఏరోజుకి ఆరోజు ఆయా స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు తీసుకొని వెల్లాలని అన్నారు అలాగే 6 నుండి 10 వరకు ప్రశ్నల పత్రాలను ఏరోజుకి కారోజు మండల విద్యాశాఖ కార్యాలయం నుండి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకొని వెల్లాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల 8 వతరగతి విద్యార్ధులకుగణితం, సైన్స్ సబెజక్టులకు గాను బైజ్యూస్ ట్యాబ్‌ల ద్వారా అందించిన సిలబస్ ప్రశ్నల పత్రాలు ఇవ్వబడతాయని అన్నారు.పరీక్షలు ముగిసిన మరసటిరోజున జవాబుపత్రాలను ఆయా సబెజక్టు ఉపాధ్యాయులు మూల్యాంకానం చేయాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు-పరిస్థితి విషమం

**వింజమూరు, జనవరి3ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని పరిక్షించిన డాక్టర్ మాశిలామణి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరుకు తరలించాలని సూచించారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు కందుకూరు మండలం కలవళ్ళ గ్రామానికి చెందిన కొంకిముడిసి శ్రీధర్ తన స్వగ్రామం నుండి బైక్‌పై బయలుదేరి తన అత్తగారి గ్రామమైన కలిగిరి మండలం తెల్లపాడుకు వచ్చి దుత్తలూరు ప్రాంతంలోని ఇటుకబట్టీలవద్దకు పనికి వెళుతుండగా మార్గ మధ్యంలో ఊటుకూరు సమీపంలోని కల్వర్టు వద్ద బైక్ గుంటలోపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న బంధువులు 108సాయంతో వింజమూరుకు తీసుకురాగా డాక్టర్ మాశిలామణి పరిక్షించి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరుకు తరలించారు. ప్రస్తుతం దుత్తూరు నుండి కావలి వైపు జరుగుతున్న హైవే పనుల నిర్వాహకులు డైవర్షన్ బోర్డులు పెట్టకపోవడంతో , రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు నిర్మాణం పనుల్లో తగినంత నీరు పట్టకపోవడంతో విపరీతంగా దుమ్ములేచి వాహనదారులు ఇబ్బందులపాలవుతున్నారని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గాయపడ్డ కార్యకర్తలకు ఇంటూరి భరోసా

**వలేటివారిపాలెం జనవరి 3, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీన కందుకూరు చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసలాటలో పెదమ్మపాలెంకు చెందిన దిండికుర్తి మస్తాన్, పోలినేనిచెరువుకు చెందిన శనివారపు మణికంఠరెడ్డిలు స్వల్పంగా గాయపడ్డారు. ఇంటివద్దనే చికిత్స పొంద తున్నారు.ఈ నేప ద్యంలో కందుకూరు తెదేపా ఇన్‌చార్జీ ఇంటూ రి నాగేశ్వరరావు వీరితో ఫోన్‌లో మాట్లాడా రు.ఆరోగ్యసమాచారంను ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలన్నారు.అని న్ని విధాలా తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఇంటూరి ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని మంగళవారం మండల తెదేపా అధ్ యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, తెదేపా నేతలు లాయర్ ప్రగడ శ్రీనివాసులు, కాకుమాని హర్ష, శనివారం మాల్యాద్రి తదితరులు బాధితుల స్వగ్రామాలకెళ్లి బాధితులకు అందచేశారు.

## భూముల రీ-సర్వేకు సహకరించండి

**వలేటివారిపాలెం జనవరి 3, ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహించనున్న భూముల రీ-సర్వేకు రైతులంతా సహకరించాలని స్థానిక తహసిల్దార్ కేవీబిటి సుందరమ్మ కోరారు. మంగళవారం శామీరపాలెం, పోలినేని పాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు.ఈ సభలకు ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. పోలినేనిపాలెంలో సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో శామీరపాలెం,పోలినేనిపాలెంలో రీసర్వే జరగనుందన్నారు.ఈ సర్వేకు సంబంధిత అంశాలను రైతులకు తెలియచేయునిమిత్తం ఈ గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రీ-సర్వేసందర ్భంగా రైతులంతా ఆయా భూములపై తమకు గల భూ హక్కుపత్రాలతో హాజరుకావాలన్నారు.తద్వారా భూసమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. సర్పంచ్ అమరేశ్వరి మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమంలో బాగంగా రీసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా భూసమస్యలు పరిష్కారానికి మార్గమము సులువు కానుందన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె ప్రజలకు సూచించారు. ఎంపీటీసీ రవంద్ర,ఆర్.ఐ కె.నరసయ్య,డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ సర్వే ప్రభాకర్, డిప్యూటీ తహసిల్దార్ విజయబాస్కర్, మండల సర్వేయర్ ఎన్ శ్రీలక్ష్మి, వీఆర్వోలు అంజనీకుమారి, మల్లేశ్వరి, సర్వేయర్స్ శివగణేష్, అజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖవరంలో ట్యాబ్స్ పంపిణీ

**వలేటివారిపాలెం జనవరి 3, ప్రభాతవార్త:** విద్యార్థుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అవిరళ కృషిచేస్తున్నట్లు వలేట ివారిపాలెం సొసైటీఅధ్యక్షుడు వడ్లమూడి రమేష్, ఎంపీటీసీ వడ్లమూడి జయమ్మ అ న్నారు. మంగళవారం మండలంలోని శాఖ వరం హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీచేశారు.హెడ్మాస్టర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ గడ్డం భవానితోపాటు వారు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య మంత్రి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల భవనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపా రు.అదేవిధంగా పేదవాడికి సైతం కార్పోరేట్ విద్యనందించెందుకు ఆయన అవిరళ కృషిచేస్తున్నట్లు తెలి పారు.హెచ్‌ఎం మాట్లాడుతూ ట్యాబ్స్ అందిస్తున్నందువలన విద్యార్థులకు ఒనగూరే ప్రయోజనాలను వివ రించారు. వైసీపీ సీనియర్ నేతలు వడ్లమూడి నరసయ్య,డీలర్ నవులూరి హజరత్తయ్య,రూపినేని రామకృష్ణ, ఎస్‌ఎంసీ డి చినమాల్యాద్రి, ఉపాధ్యాయులు అలంకారం శ్రీనివాసరావు,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో వీధిలైట్లుకు మరమ్మత్తులు

**వలేటివారిపాలెం జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గత కొంతకాలంగా వీధిలైట్లు మరమ్మత్తులకు గురైనాయి. దీంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపద్యంలో మంగళవారం సర్పంచ్ వింజం వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో వీధిలైట్లుకు మరమ్మత్తులు చేపట్టా రు. కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ఎస్సీకాలనీ, ప్రధాన గ్రామంలో తిరిగి విద్యుత్ దీపాలుకు మరమ్మత్తులు చేపట్టారు. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎటువంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకరావాలనిప్రజలకు విజ్ఞప్తిచేశారు.

## పల్సర్ బైక్‌తో ఢీ, వ్యక్తి మృతి.

**కొడవలూరు జనవరి 3 ప్రభాతవార్త :** కొడవలూరు మండలంలోని నాయుడుపాలెం గ్రామ బస్టాపింగ్ వద్ద సోమవారం రాత్రి సుమారు 9గంటల 30నిమిషాలకు ఎపి 28 ఎపి 1748 పల్సర్ బైక్‌తో ఒక వ్యక్తి, బోగోలు మండలంనకు చెందిన గుర్రం కొండ మధు, గుర్రం కొండ రఘును బైక్‌తో ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో గుర్రంకొండ రఘుకు తీవ్రగాయలు మరియు గుర్రంకొండ మధు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో పల్సర్ బైక్ రైడర్‌కు కూడా తీవ్రగాయలు తగలడం జరిగిందని స్థానికుల సమాచారం మేరకు కొడవలూరు ఎస్సై సుబ్బారావు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులైన వారిని హాస్పెటల్‌కు తరలించగా, మృతి చెందిన వ్యక్తిని పోస్ట్‌మార్టం తరలించి, కేసును నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అనుమసముద్రంపేట, జనవరి3ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయాల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్స వ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉసయ్యద్ అబ్దుల్‌హీద్, శ్రీలక్ష్మి ల అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జాతీయమహిళా దినోత్స వ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే మన దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని అని ఆమె జీవిత విశేషాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు ఎం.పెంచలలక్ష్మి, వి.శైలజ, బి.పద్మమ్మ, కె.ప్రశాంతి లను శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఉపాధ్యాయులు ఎస్.సుధాకర్‌రావ్, టి.దొరబాబు తదితరులుపాల్గొన్నారు.

## గ్రంధిని పరామర్శించిన సిపియం నేతలు



**కావలి, జనవరి 3 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సి పల్ చైర్మన్,టిడిపి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టిని ఆయన నివా సంలో మంగళవారం సిపియం నేతలు పరామర్శించారు. ఆయ న ఆరోగ్య పరి స్థితులు అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకొని బయటకు రావాలని ప్రజా సేవలో కొనసాగాలని సిపి యం నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యుడు ఎస్.వెంకయ్య, జి.మధుసూదన్‌రావు, వై.కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం, తదితరుల పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు.

## రైతు భరోసా కేంద్రం పరిశీలన



తోటపల్లిగూడూరు, జనవరి 3, ప్రభాతవార్త: మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలో మంగళవారం రైతు భరోసా కేంద్రాన్ని ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులురాజ్‌కుమార్ పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి గీతకుమారితో కలిసి వరిగొండ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. మనకు వ్యవసాయానికి యూరియాకు కొరత లేదన్నారు. రైతులు తమకు అవసరమైన వరకు మాత్రమే యూరియా కొనుగోలు చేసి పరిమితి ప్రకారం వాడాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నూరు శాతం యూరియా లభ్యం కాదని, ప్రైవేటు ఎరువుల దుకాణాలకు నియమ నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు వారి వారి అనుకూలతలను బట్టి కొనుగోలు చేయాలన్నారు. అవసరానికి మించిన యూరియా నిల్వలు 120 టన్నులు అందుబాటులో ఉన్నట్లు, ఇంకా 40 టన్నులు వస్తుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



**నెల్లూరు, జనవరి3 ప్రభాతవార్త-విద్య:** జిల్లా జనసేన వీర మహిళా విభాగంనాయకురాళ్ల ఆధ్వర్యంలో మగళ వారం సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనగా నిర్వహించారు. నగరంలోని స్థానిక మినిబైపాస్‌లో గల పూలేదంపతుల విగ్రహాలకు వీరమహిళలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా మాట్లాడుతు అనగారిర వర్గాల్లోని మహిళల అభ్యునతికి, వారి చదువులకోసం సావిత్రీబాయిపూలే చేసిన సేవలు, కృషి అభినందనీయమన్నారు. బాలికలకు కూడా విద్య అవసరం అని, సమాజకంలోని అసమానలతు విద్యతోనే దూరమౌతాయని తెలిపిన నాయకులురాలు సావిత్రిబాయేనని తెలిపారు. మహిళా చైతన్యంకోసం, సమాజంలోని దురాచారాలను రూపుమాపటం కోసం, నిమ్న వర్గాల అభివృద్ధికి పూలేదంపతులు చేసిన సేవలు భావి తరాలకు స్పూర్తిదాయమన్నారు. దేశంలోనే మహిళలకు మెట్టమెదటి పాఠశాలను నెలకొల్పి, కొనసాగించిన ఘనత ఆమేకే దక్కుతుందన్నారు. ఆమె ఆశయసాదనకు నేటి యువత పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకురాళ్ల గౌరి, ఉమాదేవి, ఎస్ దాని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదాత దివంగత నాయుడు దశరధరామిరెడ్డి 21వ వర్థంతి వేడుకలు



**తోటపల్లిగూడూరు, జనవరి 3, ప్రభాత వార్త:** విద్యాదాత దివంగత నాయుడు దశరథరామిరెడ్డి 21వ వర్థంతి వేడుకలు మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాధికులు ఆదికేశవులురెడ్డి మాట్లాడుతూ విద్యపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. బాలబాలికల ఆత్మీయ అనురాగాల మధ్య నిర్వహించారు. తన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడారు. 2022-2023 సంవత్సరంలో పాఠశాల జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు పొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. హైస్కూల్ విద్యార్థులకు అవసరమైన మధ్యాహ్న భోజన ఆహార ప్లేట్లను పంపిణీ చేశారు. ఎన్‌డీఆర్ కళాశాల అభివృద్ధికి తమ సేవా ట్రస్టు ద్వారా రూ. 65 లక్షలు బ్యాంకు ఆఫ్ బరోడాలో తమ వంతు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. కళాశాలకు సంబంధించిన అభివృద్ధి పనులు జరిపేందుకు తగిన ప్రతిపాదనలతో రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డుకు పంపామని, అవి రావడంలో కొంత ఆలస్యం జరుగుతుందని వచ్చిన వెంటనే నిధులు ఉపయోగించి కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ రియాజ్ అహ్మద్, జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ ధనుంజయకుమార్ నాయుడు, వెంకటనరసారెడ్డి విద్యా కమిటీ చైర్మన్ గుంటూరు నాగరాజ కళాశాల ఉన్నత పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## కోసూరు గోవిందయ్య మృతి గౌడసంఘానికి తీరనిలోటు



**ముత్తుకూరు జనవరి3 ప్రభాతవార్త:** గౌడ సంఘంలో పెద్దదికుగా ఉంటూఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నాంటూ ముందుండి నడిపించే కోసూరు గోవిందయ్య ఆకాల మరణం గౌడసంఘానికి తీరని లోటు అని సంఘ నాయకులు , పంటపాలెం సర్పంట్ ఆలపాక శీనయ్య పేర్కొన్నారు. గోవిందయ్య మరణవార్తను విని నెలూరు నగరంలోని ఆయన నివాసానికి చేరకున్న ఆలపాక రాష్ట్రమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మంత్రి హుటాహుటిన గోవిందయ్య నివాసానికి చేరుకుని పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాడ సానుబూతిని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆలపాక శీనయ్యమాట్లాడుతు జిల్లాతోపాటూ మండలస్థాయిలో గౌడసంఘ అభివృద్ధికి గోవిందయ్య చేసిన సేవలు స్ఫూరిదారయకమన్నారు. విద్యార్థులకు ప్రోతా ్సహకాలు, గీత కార్మికులకు ప్రమాదాలు జరిగిన సందర్భంలో వెంటనే స్పందించి వారి కుటుంబాలకు అండగా ఉండటంలోనూ, గౌడ హక్కుల సాధనలోనూ గోవిందయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు. గోవిందయ్యకు నివాళులు అర్పించిన వారిలో నడవడి ముత్యంగౌడ్, పడుగౌడసంఘ నాయకులు ఉన్నారు.

## గుడిపాటి విజితకు సాయిత్రిభాయి పూలే అవార్డు



**కలువాయి జనవరి 3 ప్రభాతవార్త:** మండలంలోని సవటపల్లి గ్రామంలో ఉపాధ్యా యినిగా విధులు నిర్వహిస్తున్న గుడిపాటి విజితకు సాయిత్రిభాయి పూలే 192 వ జయంతి సందర్భంగా తిరుపతిలోని మహాజ్యూతిరావుపూలే పౌండేషన్ వారు వివిద రంగాలలో ఉత్తమ సేవలు గుర్తించి పలువురుకి మంగళవారంసాయిత్రిభాయి పూలే ఎక్సెలెన్స్ అవార్డు 2023 ఇవ్వడం జరిగింది. తెలంగాణా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందించడం జరిగిందని ఉపాధ్యాయురాలు విజితా తెలిపారు.విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతు భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని అధ్యక్షులు ఆత్మకూరు వీరరాఘవాచారి జిల్లా కన్వీనర్ తిరువళ్లూరు రమేష ఆచారి ,రాష్ట్ర కార్యదర్శి కాపులూరు కృష్ణాచారి , ఆచారం వెంకటసుబ్రమణ్యం ఆచారి,ప్రధానకార్యదర్శి పోకూరు శ్రీనివాసాచారి ,ఉపాధ్యక్షులు మహిమలూరు రమణయ్యచారి,కార్యదర్శలు పట్నం మల్లికార్జునాచారి , రమణయ్యచారి,సుధాకారాచారి తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డిని సత్కరించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, జనవరి 3 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుశ్శాలువాతో సత్కరించి పూలబొకెను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరులోని వేమిరెడ్డి నివాసానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, కనిగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జంపాని రాఘవులు, తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రతాప్



**కావలి, జనవరి 3 ప్రభాతవార్త** ఎపి ఎన్జీవో అసోసియేషన్ కావలి తాలూకా అధ్యక్షులు ఎస్.శివ కుమార్ ఆధ్వర్యంలో రూపొం దించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతా ప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కావలి నియోజకవర్గంలోని ఉద్యోగులందరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమవంతు సహాయ సహకారాలు వుంటాయన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను సియం దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగులకు న్యాయం జరిగేలా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎన్జీవో అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ నరసారెడ్డి, కార్యదర్శి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ అశోక్,ఉమాశంకర్, ట్రెజరర్ వీరయ్య, మహిళా కార్యదర్శులు మమత, ప్రమీల, ప్రశాంతి, రాణి, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది అరుణ్,చైతన్య, నీలిమ, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కనమర్లపూడి వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వెంకటాచలం జనవరి 3 ,ప్రభాతవార్త వెంకటాచలం మండలంలోని గొలగమూడి మహాత్మ జ్యోతిబాపూలే బీసి గురుకుల పాఠశాలల్లో మంగళవారం ప్రిన్సి పాల్ కొండలరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళ్లుర్పించారు.అనంతరం ప్రిన్సి పాల్ మాట్లడుతూ సావిత్రిబాయి గొప్పతనం,సంస్కరణులు,విద్యార్ధులకు ఆదర్శనియమన్నారు.మెట్టమెదటి మహిళా ఉపాధ్యారాయులుగా అమె చేపట్టి అనేక స్స్కరణులు ఎంతో మందికి ఆదర్శప్రాయం అన్నారు.అమె జీవితం ఈనాటి ఉపాధ్యాయలకు ఒక గొప్ప సందేశమన్నారు.సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోని యువత మందుగా సాగాలని పిలుపు నిచ్చారు.

## అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వందే



**కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త :** రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. పెన్షన్ల వారోత్సవాల్లో భాగంగా కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ రుక్మిణీ కళ్యాణ మండపంలో 403 మందికి నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ మంజూరు కావాలంటే పింఛన్ తీసుకునేవారిలో ఎవరో ఒకరు చనిపోతేగానీ కొత్తవారికి పింఛన్ వచ్చేది కాదన్నారు. అది తమకు ఎంతో బాధ కలిగించిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడేళ్లలో 30 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. రానున్న రోజుల్లో ఈ పింఛన్‌ను 3 వేలకు వచ్చేలా ముఖ్యమంత్రి ఇప్పుడే ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అర్హత ఉండి పింఛన్ మంజూరు కాకపోతే అటువంటి వారు సంబంధిత సచివాలయంలో తమ దగ్గర ఉన్న ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజ న్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి కోవూరు నియోజకవర్గ పరిశీలకులు, చెంగాళమ్మ దేవ స్థాన చైర్మన్ బాలచంద్రారెడ్డి, ,రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, వెలుగు ఏసీ లలిత, ఏపీఎం వెంకటస్వామి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, వైసీపీ నేతలు చిరంజీవి, కె. మల్లికార్జున, కె. ప్రసాద్, జుబేర్ బాషా, సర్పంచ్‌లు విజయ, లక్ష్మీకుమారి, శ్రీవాణి, ఉప సర్పంచ్ మోషా,ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం



**కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పొదుపు మహిళలంతా ఆర్థికంగా ఎదగడమే కాకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళాభివృద్ధికి శ్రీకారం చుట్టారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని రుక్మిణి కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కోవూరులోని 51 పొదుపు గ్రూపులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ సహకారంతో 6.84 కోట్ల మేర పొదుపు రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడమే కాకుండా క్రమం తప్పకుండా చెల్లించి రాష్ట్ర స్థాయిలో కోవూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమం తప్పకుండా బ్యాంకుకు రుణాలు చెల్లించిన వారికి సున్నావడ్డీ కూడా వచ్చే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం పంపిణీ చేస్తున్న రుణాలను కోవూరు సంఘమిత్ర అధికారులు ఉద్యోగస్తులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని నగదు రూపంలో పొదుపు గ్రూపులకు అందజేయం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, వెలుగు ఏసీ లలిత, ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాజశేఖర్, శ్రీనివాసులు, వీవోఏలు, పొదుపు గ్రూపు సభ్యులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన ంలో మంగ ళవారం ద్వాదశి పర్వ దినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .రుత్వికులు సుబ్బయ్యస్వామి, జయప్రకాష్ స్వామి, ఉన్నారు.

## స్త్రీ విద్యకు నాంది పలికిన పూలే దంపతులు



**నెల్లూరుటౌన్, జనవరి 3, ప్రభాతవార్త:** ఆనాడు స్త్రీలు వంటింటికే పరిమితమై ఉండాలనే కట్టడి ఉన్న సమయంలోనే పూలే దంపతులు ఎన్నో ఒడిదుడుకులకు నోచుకుని ఎన్నో అవమానాలు భరించిన పూలే దంపతులు స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి ఎంతగానో ప్రోత్సహించారని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ ఉల్లిపాయల శంకరయ్య పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను నెల్లూరు నగరంలోని బీసీ స్టూడెంట్స్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకరయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రపుటల్లోకెక్కారన్నారు. స్త్రీ విద్యకు సావిత్రిబాయి పూలే ఎంతగానో ప్రోత్సహించారన్నారు. 19వ శతాబ్దలంటనే స్త్రీ విద్యకు నాంది పలికి ముందుగా తాను విద్యను అభ్యసించి తద్వారా తనే ఉపాధ్యాయరాలిగా ఉండి తొలి బాలిక పాఠశాలను ఏర్పాటు చేసి మహిళ అక్షరాస్యతకు నడుం బిగించారని పేర్కొన్నారు. ఇందుకోసం పూలే దంపతులు ఎన్నో కష్టాలను ఒడిదు దుకులను ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు ఏ మాత్రం వెనుకడుగు వేయలేదని వివరించారు. పూలే దంపతుల చరిత్రను యువత తెలుసుకుని వాటి ఆశయాలను సాధించేందుకు దేశవ్యాప్తంగా పాఠ్యాంశాలలో వీరి చరిత్రను తెలిసే విధంగా చేర్పించాలని ఆయన సూచించారు. అలాగే ఈ దంపతుల పేరిట ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఓ భవనాన్ని ఏర్పాటు చేసి వెనుకబడిన తరగతుల వర్గాల వారి వివాహాది శుభకార్యాలకు సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వి.రాజశేఖర్, కె.దయాకర్, జి.పెద్దురాజు, ఓ. యాదవరాజు, కె.లక్ష్మణరాజు, ఆర్.మనోహర్, ఎస్.చంద్ర, పి.విజయ్‌కుమార్, ఎస్.సుధీర్, కె.సెంథిల్‌కుమార్, సి.హెచ్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



**కొండాపురం, జనవరి 3 ప్రభాతవార్త** కొండాపురం మండలం సాయి పేట పంచాయతీ వెల్ల టూ రిపాళెం గ్రామంలో విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధ మైంది. స్థానికుల కథనం మేరకు వివ రాలు ఇలావు న్నాయి. దేగా కుమారి ఇంట్లో సోమవారం రాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగింది. ఈ ఘటలో ఇంట్లో వున్న గృహో పకరణాలు, సామాన్లు, రేకుల ఇంటి వాసాలు అన్ని కాలిబూడిద అయ్యా యి.ఆమె ఒంటరి మహిళ. ఆసమయంలో ఇం ట్లో లేకపోవడంతో ఒక్క సామాను కూడా కాపా డుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. సుమారు 5 లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని ఆ మెతెలిపింది. స్థానిక విఆర్వో ప్రసాద్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. జరిగిన విషయాన్ని పై అధికారులకు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు.

## దాడి చేసిన వారిపై హత్య కేసు నమోదు చేయాలి



**నెల్లూరు జనవరి 3, ప్రభాతవార్త-వైద్యం** దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన గోచిపాతల.తేజ అనే దళిత విద్యార్థిపై దాడి చేసిన స్థానిక నేత మహేష్‌నాయుడుపై హత్యాయత్నం కింద 307 కేసు నమోదు చేయాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్-మానిటరింగ్ కమిటీ సభ్యులు కేసీ.పెంచలయ్య, కొప్పోలు.రఘులు డిమాండ్ చేశారు. పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థి తేజను మంగళవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విద్యార్థి పేదరికంతో పెట్రోల్ బంకులో పని చేస్తున్నాడన్నారు. అక్కడ పెట్రోల్ కోసం వచ్చిన మహేష్‌నాయుడు డ్రైవర్‌తో ఆ విద్యార్థి మాట్లాడుతూ ఫోన్ పేలేదు, స్కాన్ ఉందని చెప్పినా వినకుండా పెట్రోల్ పట్టాలని బెదిరించాడన్నారు. పెట్రోల్ పట్టలేదని డ్రైవర్ తమ యజమానికి ఫోన్‌లో చెప్పాడన్నారు. దీంతో మహేష్‌నాయుడు వచ్చి మారణాయుధాలతో ఆ విద్యార్థిపై దాడి చేసి గాయపరచడం దారుణమన్నారు. ఎస్పీ, కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఇదే సందర్భంలో బాధితుడు తేజ మాట్లాడుతూ తనతో దగదర్తి ఎస్సై సుమన్ ఫోన్‌లో మాట్లాడుతూ పెద్దవారితో మాట్లాడే పద్ధతి తెలియదా అంటూ నీ సంగతి తెలుస్తానంటూ బెదిరించాడన్నారు. అందువల్ల మహేష్‌నాయుడుతోపాటు అతనికి సపోర్టుగా నిలిచిన ఎస్సైపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటికి శుభాకాంక్షలు తెలిసిన ధనుంజయ్‌రెడ్డి



**ఉదయగిరి జనవరి 3 ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని వైసిపి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతుఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఉదయగిరి వైసిపి నియోజ కవర్గ పరిశీలకులు,సిఇసి సభ్యులు కొడవలూరు ధనుంజయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా నియోజకవర్గంలోని పరిస్థితులపై చర్చలు జరిపారు. 2024 ఎన్నికల లో వైసిపిని బలోపేతం చేసేందుకు క్షేత్ర స్థాయి కార్యకర్తలు నాయకులు సమన్వయం తో కలిసిపనిచేసేలా కృషి చేయాలని అన్నా రు.ఈకా ర్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్తుజా, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద ఆందోళన



**మర్రిపాడు, జనవరి3ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం చినమాచనూరు ప్రభుత్వ మద్యం దుకాణం ఎదుట ఎంపిటిసి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం ఆందోళనకు దిగారు. బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుకు, పాఠశాలకు సమీపంలో బ్రాందీషాపు ఏర్పాటు చేయడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. మందుబాబులు పూటుగా మద్యం సేవించి రోడ్డుపై పడిపోతుండడంతో ట్రాఫిక్ కు కూడా అంతరాయం ఏర్పడుతుందన్నారు. మద్యం దుకాణాన్ని గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి బ్రాందీషాపు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## పథకాలన్నింటికీ అర్హతే ప్రామాణికం



**ఆత్మకూరు,జనవరి3ప్రభాతవార్త:** కుల, మత , పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .మంగళవారం ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఆత్మకూరు అర్బన్ పరిధిలో నూతనంగా మంజూరైన 124పెన్షన్లు, రూరల్ పరిధిలో మంజూరైన 145పెన్షన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు , వైసిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి సంవత్సరం పెన్షన్ నగదు పెంచి లబ్ధిదారులకు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజకీయంగా తాను కొత్తగా వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డిఅమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తనకు అవగాహన లేదని శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి పూర్తిగా తెలిసిందన్నారు. ఏకుటుంబానికి ఏ సంక్షేమ పథకం ఎప్పు డు అమలు అయ్యిందో పూర్తిగా తెలియజేస్తూ సంక్షేమ లబ్దికరపత్రాలను అందజేస్తున్నారని , ప్రతి కుటుం బంలో ముఖ్యమంత్రికి దీవెనలు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి నియోజకవర్గంలో చేయాలనుకున్న అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా పూర్తిచేస్తున్నారన్నారు. ఇప్ప టికే ఎడిఎఫ్ ద్వారా మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం శరవేగంగా జరుగుతుందని అదే విధంగా పలు పాఠశా లల్లో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటుచేసి సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించే దిశగా ఎడిఎఫ్ పనులు సాగుతున్నాయన్నారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలకు ట్యా బ్‌లు పంపిణీ చేశారు. నూతన పెన్షన్‌ను పంపిణీ చేశారు. గ్రామ , వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వైసిపినాయకులు, కార్య కర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రజలకు , అధికారులకు , నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణ కుమా రి, మున్సి పల్ ఛైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ,ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి,మున్సి పల్ కమీషనర్ రమేష్ బాబు, వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహిళ సావిత్రిబాయి పూలే



**వింజమూరు,జనవరి3ప్రభాతవార్త:** స్త్రీల విద్యాభివృద్ధికి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్య మకారిణి సావిత్రిబాయి పూలే అని వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశంలో తొలి ఉపాధ్యాయిని , సామాజిక సేవావేత్త, మహిళా సంక్షేమానికి కృషిచేసిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అన్నారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘ నంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు మాధవి, భవాని, సావిత్రి, అరుణ, ప్రమీల, అరుణమ్మ,ఉపాధ్యాయులు మాల్యాద్రిరెడ్డి,మోహన్‌రెడ్డి,మల్లిఖార్జున, ఎం.శ్రీనివాసులురెడ్డి,డి.శ్రీనివాసులు, సలాం, రవిచంద్ర , మహేంద్ర, డి.శ్రీనివాసులు , ఎన్.ప్రభాకర్‌రెడ్డి, తిరుపాలు, వెంకటేశ్వర్లు, అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వవ్వేరు బ్యాంక్ త్రిసభ్య కమీటిని రద్దు చేయాలి



**బుచ్చి జనవరి 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు త్రిసభ్య కమీటిని రద్దు చేయాలని అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని టిడిపి కార్యలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనలతో,పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశానుసారం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. బ్యాంకులో అవకతవకలు జరిగాయని స్పష్టంగా షోకాజ్ నోటీసువచ్చినా కాలయాపన చేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మూడు తమ్ముడు సూరా శ్రీనివాసులురెడ్డిని కాపాడే యత్నం చేస్తున్నారని విమర్శించారు.వవ్వేరు బ్యాంకులో జరిగిన అవినీతిలో ఎమ్మెల్యే వాటా ఎంత అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నెంబర్-1 గా ఉన్న వవ్వేరు బ్యాంకులో బ్యాంకు రుణాలలో అవకతవకలు జరిగాయని స్పష్టంగా తెలుస్తున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు.కోవూరు చంద్రబాబునాయుడు సభ విజయవంతం కావడంతో జీర్ణించుకోలేక కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చంద్రబాబునాయుడు సభను గురించి లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి తాను జమీందార్‌నని అప్పటి భాషాను వాడితే ప్రస్తుతం ఎవ్వరు సహించరని హితవు పలికారు. కోవూరు నియోజకవర్గంలో గ్రావిల్‌మాఫియా.... ఇసుకమాఫియా.... లిక్కర్ మాఫియాలపై విచారణకు సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు. అనంతరం మండలం పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,బత్తల హరికృష్ణా,కావలి వెంకేశ్వర్లు,వింజం రామానాయుడు , మాట్లాడుతు మొదటి నుండి వవ్వేరు బ్యాంకులో జరిగే కుంభకోణాలపై తెలుగుదేశం ప్రశ్నిస్తుందని అన్నారు.పెనుబల్లి వద్ద మిల్లు కొనబోతే కూడా అడ్డుకొని బ్యాంకు ఆస్తులు కాపాడడం జరిగిందని అన్నారు.రైతులపేరుతో తీసుకున్న రుణాలు అన్ని వాస్తవాలని జిల్లా అధికారులు చెబుతుంటే కోర్టు నుండి స్టే ఆర్డర్ తెచ్చుకోవాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు.ఇకనైనా పాలకులకు చిత్తశుద్ది ఉంటే ప్రస్తుతం ఉన్న త్రిసభ్య కమీటిని రద్దు చేసి బ్యాంకు ఆస్తులను కాపాడాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దుగ్గిశెట్టి హరినాద్, బండ్ల కొండయ్య,నెల్లూరు దయాకర్‌రెడ్డి,వల్లూరు శ్రీనివాసులు,మీరావ ళి,దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, మైనార్టీనాయకులు అక్తర్ పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఆప్తా అధ్యక్షుల రాకను స్వాగతిస్తూ జనసేన భారీ ర్యాలీ



**నెల్లూరు,జనవరి 3 ప్రభాతవార్త-విద్య** జనసేన మద్దతుదారుడు, అమెరికాలోని సేవా సంస్థ (ఆప్తా) నూతన అధ్యక్షులుగా కొట్టే ఉదయ్‌భాస్కర్ ఎంపికై జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ఆయను రాకను స్వాగతిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి కాపు భవన్‌వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం కొట్టే ఉదయ్‌శంకర్ కు జరిగిన సన్మాన సభలో గునుకుల ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ఆయనకు శాలువాలు కప్పి, ఘజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు రాష్ట్రబివృద్దేద్యేయంగా ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని తపిస్తూ, వైకాపా రాక్షస పాలలను ఎదిరించి తన విలాసవంతమైన జీవినాన్ని ప్రజలకోసం త్యాగం చేసి పోరాటాలు సాగిస్తున్న మహోన్నత వ్యక్తి తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అని పేర్కొన్నారు. లక్షలాదిమంది యువత జీవితస్వాప్నాన్ని సాకారం చేసేందుకు కృషిచేస్తూ , ప్రభుత్వ చిన్నచూపుకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన కౌలరైతుల కుటుంబాటను సొంత నిధులతో ఆదుకున్న గొప ్ప మనవతా వాది తమ అధినేత అన్నారు.అలాగే కళ్లకు సాక్షి మీడియాతో గంతలు కట్టుకున్న మం త్రి రోజాకు రానున్న ఎన్నికల్లో నగరి ప్రజలు బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తమ అధినేత అత్యధిక స్దానాలో ్ల విజయం సాధించి రాష్ట్ర పగ్గాలు చేపట్టబోతున్నారన్నారు. రోజురోజుకు తమ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరనను చూసి ఓర్వలేని ప్రభుత్వ పెద్దలు, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, మంత్రి రోజాలు తమ అదినేతను వ్యక్తిగతంగా దూషిస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు. వీనిరి సరైన గునపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అమెరికాలో తెలుగువారిని సేవలను అందిస్తూ, ఐటి రంగంలో ఉన్నత శిఖరాలకు చేరకున్న నెల్లూరు వాసి కోట్టే ఉదయ్‌శంకర్ వారి మద్దతును ఉతమ్త అభ్యుదయభావాలను కలిగిన తమ అదినేత పవన్‌కళ్యాణ్‌కు తెలుపటం గర్వకారణమన్నారు. వచ్చే ఎన్నికలు రాష్టాబివృద్దికి అత్యంత కీలకమని, అందరూ విజ్ఞతతో ఓటుహక్కును వినియోగించుకుని మంచి పార్టీని గెలిపించాలని కోరారు.తొలుత వందలాదిమంది కార్యక్తలతో ఇరుకళల అమ్మవారి గుడి నుండి ప్రారం భమైన ర్యాలీ కాపుభవన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ గౌడ్, కందర్, షాజహాన్, ప్రతాప్,అమీన్, హేమంత్, రాజా, రాజు, వెంకటేశ్వర్లు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబంలో ఆనందం - ఎమ్మెల్యే

**మర్రిపాడు,జనవరి3 ప్రభాతవార్త:** ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాలతో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంమర్రిపాడు మండలం కంపసముద్రం సచివాలయ పరిధిలో 2వరోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అందచేస్తున్న పథకాల గురించి వివరించారు.ఈసందర్భంగా పలువురు నాయకులు హైలెవల్ కెనాల్ పనుల నిర్మాణాల విషయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి హైలెవల్ కెనాల్ నిర్మాణ పనుల ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కంపసముద్రం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన దృష్టికి పలువురు సమస్యలను తీసుకురావడంతో వాటిపరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేవ ఇధంగా చర్యలు తీసుకుంటున్నామని , గడపగడపకు మన ప్ర భు త్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ నాగమని, డిప్యూటీ తహసిల్దార్ ఆనందరావ్, ఆర్‌డబ్ల్యు ఎస్, ట్రాన్స్‌కో ఎఇలు రవితేజ, బాల సుబ్రహ్మణ్యం, సిఐ నాగేశ్వరరావ్, వైసిపి కన్వీనర్ బొర్రా సు బ్బారెడ్డి, మా జీ క న్వీనర్ జి.శ్రీని కె.శ్రీని రాయ మాజీ ర్‌రెడ్డి,

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కలక్టరేట్, నెల్లూరు రూరల్,నెల్లూరు క్రైమ్ విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031